


"సార్ పోస్టు," పోస్టుమేన్ కేక గుమ్మంలో వినబడేసరికి మూర్తి మళ్ళీ ఈ లోకంలోకి వచ్చాడు. ఫెయిర్ చేస్తున్న నవలను టేబిలు మీదే వదిలేసి గుమ్మంలోకి వచ్చాడు. ఒక బుక్ పోస్టు, పది ఉత్తరాలు. ఆతృతగా చించాడు. అతని గుండెలో అనూహ్యమైన స్పందన నిర్వచించరాని అనుభూతికి లోనయింది. తన నవల ప్రచురించబడ్డ పత్రిక. సీరియల్‌కు బాపూ బొమ్మ. మూర్తి మనసు ఆనందంతో ఆర్ద్రమైంది. మునుపు ఎన్నెన్నో కథలు తన పేరు మీదుగా పత్రికలలో చూసుకున్నాడు. కానీ ఎప్పటికప్పుడు ఏదో అనుభూతి. తనలాగే పత్రికలలో కథలు,నవలలు అచ్చయే రచయిత కయితే ఈ అనుభవంలో ఉండే ఆనందం తెలుస్తుంది—అనుకున్నాడు.

ఆర్ద్రమైన హృదయంతో తండ్రి ఫోటోవద్దకు వెళ్ళాడు. ఆ ఫోటో మీద పూలహారం వేసి ఉంది. తన తండ్రి ఈ లోకం విడిచి మూడేళ్ళయినా, ఆ ఫోటోను చూస్తూంటే ఇప్పటికీ తనతో మాట్లాడుతున్నట్లే అనిపిస్తుంది మూర్తికి. ఇప్పటికీ ఆయన ఆ ఫోటో క్రింద టేబిల్ మీద రాస్తున్నట్లే అప్పుడప్పుడు అనిపిస్తుంది. మూర్తికి ఇంతలో విషాదం మంచులా ముసురుకున్నా, పెదాలపై రంగు వెలసిన చిరునవ్వు నర్తిస్తుంది ఆయన


వేమకోటి సీతారామశాస్త్రి - గుంటి పుండరీకాక్షయ్య

పదనంటో.

మూర్తి ఫోటో దగ్గరకు వెళ్ళి కళ్ళు మూసుకుని, చేతులు జోడించి—"నాన్నా! ఇది మీరు పెట్టిన భిక్షే, నాన్నా!" అనుకున్నాడు మనస్సులో.

[illegible] పెట్టిన ఉత్తరాలు తీసి చదవసాగాడు.

ఒక ఉత్తరం మేనమామ వ్రాశాడు.

"చి. మూర్తికి,


ఆశీస్సులు. అర్థంలేని పంతాలతో మీ నాన్న తల్లిలేని నిన్ను మాకు దూరం చేశాడు. మీ నాన్న పోయి మూడేళ్ళయినా, నీవు మా పంచన చేరతావని, ఒక ఇంటివాడవు అవుతావని ఆశించాం. నీవు తండ్రికి తగ్గ కొడుకువనే అనిపించావు. మీ నాన్న సాహిత్యం ఏదో ఉద్ధరిస్తుందని కలలు కని, జీవితంలో దారిద్ర్యాన్ని వరించాడు. నీవు బి. ఏ. పాసయ్యావు. నీకు తగిన ఉద్యోగం దొరక్కపోదు. నీవు ఇక్కడికి వచ్చేయ్. ఈ ఉత్తరం చూసుకొని బయలుదేరి వస్తావని [illegible] వ్రాయి.

నీ శ్రేయోభిలాషి...

—నీ మేనమామ వరదరామయ్య."

ఇంకో ఉత్తరం చదివాడు. తండ్రి చేసినదానికి తీర్పు


చేసిన పరీక్షల వలన తేలింది...




రుచికీ, విటమిన్లకూ, పుష్టికీ
బిస్కట్ అంటేనే ఇది
బ్రిటానియా
గ్లూకోజ్-డి



బ్రిటానియా గ్లూకోజ్-డి బిస్కట్లతో పాటు మరో ప్రముఖ బ్రాండ్ గ్లూకోజ్ బిస్కట్లను పోల్చి చూసేందుకు చేసిన పరీక్షల వలన తేలిందేమిటంటే: విటమిన్లు మరియు మొత్తం మీద పుష్టినిచ్చే పదార్థాలు గ్లూకోజ్-డిలో ఎక్కువగా ఉన్నాయని. అంతేగాక రుచికోసం, తియ్యదనం కోసం, కరకరలాడే తనానికి దీనిని కావాలంటారని. శక్తినిచ్చే విషయంలో, గ్లూకోజ్ కన్న గ్లూకోజ్ డి 20% ఎక్కువ శక్తినిస్తుంది!

బ్రిటానియా గ్లూకోజ్-డి–తియ్యటి రుచితో కూడిన శక్తి!




ఇప్పుడు ఆకర్షణీయమైన కొత్త ప్యాక్‌లో

అందుకే మరి ఏ ఇతర గ్లూకోజ్ బిస్కట్ కన్న బ్రిటానియా గ్లూకోజ్-డి అంటేనే ఎక్కువ మంది ఆకర్షితులవుతున్నారు.

బ్రిటానియా బ్రిటానియా బిస్కట్లు అత్యుత్తమమైనవి

లింటాస్-BIC.GL-18-140 TL

మని ఎవరో కాదు. మేనమామ వైపు నుంచి చాలా గమ్మత్తుగా అనిపించింది మూర్తికి. 'ఇల్లు అమ్మేసి' ఆ డబ్బు దుబ్బుతో వచ్చేస్తే కూతుర్నిచ్చి పెళ్ళిచేసి తన బ్రతుకేదో ఉద్ధరించా అనుకుంటున్నాడు పిచ్చివాడు, అనుకుంటూ 'ఫినిష్' చేస్తున్న పనిని పూర్తి చేయడానికి టేబిల్ దగ్గరకు వెళ్ళాడు.

* * *

మొన్ననే పత్రికకు పంపిన కథ తాలూకు చెక్కు ఆ రోజు పోస్టులో అందుకున్న మూర్తి, పత్రికాఫీసు నుండి తనకు రీ డైరెక్టు చేయబడిన ఉత్తరాల్ని అందుకున్నాడు. రచయితగా తను ప్రత్యేకించి ఏమి గౌరవ సన్మానం పొందింది అనటానికి తనకు వచ్చిన ఉత్తరాలు నిదర్శనం అనుకున్నాడు మూర్తి. అందులో కొన్ని ఉత్తరాలు రచయితని అందరి మెచ్చుకునేవి. అయితే, ఏవో కొన్ని మాత్రమే రచయితను, రచనను సరిగా అవగాహన చేసుకుని రాసినట్లుగా అనిపించింది మూర్తికి. అన్ని ఉత్తరాల్లోనూ సహజంగా ప్రతిబింబించిన పొగడ్త మూర్తికి కొత్తేమీ కాదు. ఏ పత్రిక ఉత్తరాల శీర్షిక చదివినా లోటీసుగా కనిపించే ఈ ప్రశంసా ఉత్తరాలు ఎటువంటి ఆనందాన్ని అతనికి కలిగించలేకపోయాయి. ఒకే ఒక ఉత్తరం అతన్ని కొంచెం ఆలోచింపచేసింది.

"రచయిత మూర్తిగారికి,

నమస్తే, నేను మీకు అపరిచితురాలినైనా, ఒక సాహిత్యాభిమానిగా ఉత్తరం రాస్తున్నాను. ఇటీవల 'వెలుగు' పత్రికలో మీ కథ 'ప్రతిబింబాలు' చదవటం తటస్థించింది. సమాజానికి ఎదురీదాలని ఎంతో చైతన్యంతో, ఉత్సాహంతో తపించిన ప్రేయసీ ప్రియులు జీవం లేని ప్రతిమల్లా పాత సంప్రదాయాల ఏ పరిస్థితులలో ఒగ్గిరో అది మీరు చక్కగా చిత్రించారు. కాని, సమాజం చైతన్య ప్రవంతి అనే విషయం మీకు గుర్తు చేయలేదని కుంటాను. మారుతున్న సమాజంలో క్రుళ్ళి కంపు కొడుతున్న బాంధవ్య భావాలకు ప్రేయసీ ప్రియుల్ని బలిపెట్టడం ఎందుకో నాకు కలవరం కలిగించింది. అనంతమైన పోరాటాల్ని తనలో అంతర్లీనం చేసుకుంటున్న సమాజం అభ్యుదయ పరమైన రచనల్ని ఆహ్వానిస్తుందనే సత్యం మీకు గుర్తు చేస్తున్నందుకు అన్యథా భావించరనుకుంటాను.

అంతా మీ కథ నన్ను ఆకట్టుకుంది. మీ కలం నుంచి ఉత్తమ రచనల్ని ఆకాంక్షిస్తూ...

మిమ్మల్ని అభినందించే...

శైలజ,

అప్రయత్నం నవ్వాడు. పండా ఏభై మైళ్ళ దూరం నుంచి కలం అభిమానంతో రాసిన పాఠకురాల్ని మనసు లోనే అభినందించాడు. మరో వారంలో మూర్తి రెండో కథ 'ప్రతిధ్వనులు' కూడా ప్రచురించారు.

మూర్తి అనుకున్నట్లే ఆ కథమీద కూడా ఉత్తరాలు వచ్చాయి. కథ బాగుందంటూ, అందులో మళ్ళా మామూలు కోవలాంటి దన్నారు. శైలజ ఉత్తరమే. ఆత్రతగా విప్పి చదివాడు.

ప్రఖ్యాత రచయిత శ్రీ మూర్తిగారికి,

నమస్తే. నా ఉత్తరానికి సమాధానం మీ 'ప్రతిధ్వనులు' తో చెప్పారు. చాలా సంతోషం. నా


భాగ్యలక్ష్మి ఈజీ ఇన్‌స్టాల్‌మెంటు స్కీము మరియు లక్కీ డ్రా

త్వరపడండి! భలే మంచి సమయము!

ఆలస్యమైతే ఆశాభంగమే.
కొద్ది మెంబర్లకు మాత్రమే.

ఆల్విన్ రిఫ్రిజిరేటర్లు, చందన్ స్టీలు బీరువాలు, ఆఫీసు టేబిల్సు, కుర్చీలు, సుమీత్ వంటి యింటి మిక్సర్సు (Sumeet Grinders); డ్యూరోఫోమ్ పరుపులు, మావద్ద సులభ వాయిదాల పద్ధతిపై లభించును.

అనుమతి పొందిన డీలర్సు:

M/s. భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ (రిజిస్టర్డు)
పాలబజారు, శ్రీకాకుళం-532001



గ్లా హెవెన్ బ్యూటీ సెలూన్, కలకత్తాకు చెందిన శ్రీమతి విన్నీ మంగ్ యిలా అంటున్నారు:



"మా బ్యూటీ పార్లర్ కు వచ్చే ప్రతి ఒక్కరి జుట్టు వేర్వేరు తరహాలకు చెందడంవల్ల వారికి సరిగా పనికి వచ్చే రకాన్ని గ్లీమ్ షాంపూలలోంచి తీసుకోగలను."

ప్రతి గ్లీమ్ షాంపూ రకంలో ప్రత్యేకమైన జుట్టుకు అవసరమైన పదార్థాలున్నాయి. విపరీతమైన నునుగు, నిల్చి వెంటాడ ప్రసరించే పరిమళం, మరి దాంతోబాటే ఎక్కువ కాలం నిలిచే సౌకుమార్యం!

| గ్లీమ్ రెగ్యులర్ | గ్లీమ్ ఎగ్ | గ్లీమ్ టానిక్ |
|---|---|---|

గ్లీమ్ షాంపూ

ప్రఖ్యాత హెయిర్ డ్రెసర్ల మెప్పు పొందినది




Geoffrey Manners & Co. Ltd.

లాంటి సామాన్య పాఠకురాలి కోరికను మన్నించినందుకు కృతజ్ఞురాల్ని. అయితే మీరు ప్రఖ్యాత పండిత కుటుంబం నుండి వచ్చారన్న మాట. అందుకనే అంత చక్కగా రాస్తున్నారు. ఇంకేం కొత్త కథలు రాస్తున్నారు? ఏదైనా ఉద్యోగం చేస్తున్నారా? ఒకే పత్రికకు అన్ని కథలు పంపకండి. బోలెడన్ని పత్రికలు ఉన్నాయి కదా. మీరు నవలకూడా ఒకటి ఎందుకు రాయుగూడదు? మీ నుండి ఇంకా మంచి కథలు ఆశిస్తూ, మీ పురోభివృద్ధిని కాంక్షిస్తూ...

ఇట్లు,
-శైలజ

ఇంకా ఉత్తరంలో పత్రిక వాళ్ళు నెలకు నాలుగు కథలు పంపమని, వాటికి ముందుగానే డబ్బు పంపిస్తామని రాశారు. మూర్తికి ఎంతో సంతోషం వేసింది. తండ్రి ఫోటోకు దండం పెట్టాడు. జీవితం ఒకలాగ నిర్విఘ్నంగా నడిచిపోతోంది. చనిపోయిన తండ్రి కరదీపిక కాగలిగాడు. అంతకు ముందు, తండ్రి బతికి ఉండే ముందు తరవాత మూర్తి చాలా ఉద్యోగాలకు ప్రయత్నించాడు. కనీసం ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో కూలీ ఉద్యోగంకూడా దొరకలేదు. ఆకలితో కొన్ని రాత్రులు, పగలు గడిపాడు. ఇంట్లో ఏ వస్తువూ లేదు, కనీసం అమ్మి తిందామన్నా. ఆఖరికి కుక్కి మంచం క్రింద తొండం లేని ట్రంకుపెట్టెలో చెత్త కాగితాలన్నీ తీసి అమ్మిద్దా మనుకున్నాడు. కానీ ఆ పనీ చెయ్యలేక పోయాడు. గత జీవితాన్ని తలుచుకుని నవ్వుకున్నాడు మూర్తి. అంతులేని ఉత్సాహంతో తన కార్యక్రమాన్ని ప్రారంభించాడు.

ఏడో నెల రోజు లయ్యేసరికి చాలా పత్రికల్లో మూర్తి కథలు ప్రచురించబడ్డాయి. ప్రశంసాలేఖలు కూడా చాలా చాలా వస్తున్నాయి. అందులో అన్నిటి ఆకర్షించేది ఒక్క శైలజ ఉత్తరం మాత్రమే. శైలజ వివరాలు వ్రాస్తూ వుంటే, అతని పేరు తెలియదు. తెలుసుకోవాలని అతను ప్రయత్నించలేదు. ఉత్తరం విప్పి చదివాడు.

మూర్తి శైలజ ఉత్తరం రెండోసారి చదువుకున్నాడు. ఈ మధ్య కాలంలో వారిద్దరి పరిచయం ప్రేమకు దగ్గరయింది. అతని మేధస్సు తీవ్రంగా పని చేసింది.

ప్రియమైన శైలజా

రచయిత తన దృష్టిలో కేవలం సమాజం తాలూకు వస్తు స్వరూపాన్ని చిత్రించి యథాతథంగా పాఠకుల ముందు ఉంచడానికి ప్రయత్నిస్తాడు. తనకు తోచిన పరిష్కార మార్గం సూచిస్తాడు. అంత మాత్రాన అతను అన్నీ యథాతథంగా పాటించాలని, అనుభవించాలనే వాదన సమర్థనీయం కాదు. ఆదర్శాలు వేరు, అనుభవం వేరు. జీవితం వేరు, బతుకు వేరు. బతుకులో జీవితం ఇంకో రూపంలో ఉంటుంది. సమాజానికి ఇంకో రూపంలో కనిపిస్తుంది. ఇది యుగసంధి. కాలం గాలి వాటుకు సమాజంలో వ్యక్తులు కొట్టుకు పోతున్నారు. స్థిరమైన మనుష్యులు నిలబడి పోతున్నారు. వాళ్ళలోనే నవసమాజం సృష్టించబడవచ్చు. వాళ్ళతోనే అంతం కావచ్చు. ఏది ఏమైనా పరిణతిచెందిన మనస్తత్వం, మానసిక రూపకల్పనను ఇంకా సమాజం జీర్ణించుకోలేదు.

ఇంకా నా విషయంలో రాతల వరకే నంటావా? ఏమో. చెప్పలేం. నే నొక తెగిన గాలిపటాన్ని. మొన్నటి వరకూ బతుకుతెరువు కోసం దేవులాడిన వాడిని. ఇప్పుడు కొంచెం పరిస్థితి బాగుంది. ఉన్న ఒక్క రెక్క విరిగిన పెంకుటిల్లు అమ్మేసి ఇంతవరకూ లేని అభిమానంతో మా మేనమామ తన దగ్గరకు వచ్చేయమంటున్నాడు. తన కూతుర్నిచ్చి పెళ్ళి చేస్తాడట. కాని నేను చేసుకోవద్దూ? ఇవన్నీ పర్సనల్ విషయాలనుకో. ఎప్పుడూ నీకు రాయలేదు. ఏదైనా ఉద్యోగం చూసుకుని ఈ రచనలు సాగించాలని ఉంది. నాకు ముందు, బతుకుతెరువాతే ఏ రచనా వ్యాసంగమైనా ఏ ఆదర్శాలు వల్లె వేసినా, ఏ కథా రచనైనా. ఏవో రెండు, మూడు ఉద్యోగాలకు అప్లైచేసున్నా పెట్టా ననుకో. నవల రాయడానికి ప్రయత్నిస్తాను.

ఇట్లు,
'మూర్తి'

* * *

అందమైన మేడ ఇల్లు. చుట్టూ కాంపౌండు గోడ. ఇంటి ముందు రకరకాల పువ్వుల కుండీలు, పట్టు పరిచినట్లు లాన్. రెండు మూడు కుర్చీలు. మధ్యన ఒక టీపాయ్. అందమైన సూర్యోదయంలో ఒక ముసలావిడ. రబ్బరు గొట్టంతో లాన్ కు తడి పెడుతోంది. ప్రశాంతంగా ఉంది వాతావరణం.

మూర్తికి ఆశ్చర్యం వేసింది. శైలజ లెటర్ హెడ్ చూశాడు. మూర్తిని చూసిన ముసలావిడ దగ్గరకి వచ్చింది.

"శైలజగారి ఇల్లు ఇదేనా?" సందేహిస్తూ అడిగాడు.

"ఇదేనండి."

"ఆమె గారున్నారా?"

"ఉన్నారు, బాబూ! లోపలకు వెళ్ళండి" అంది.

లోపలకు ప్రవేశించాడు మూర్తి. సినిమాలో వేసిన పెద్ద సెట్టులా ఉంది డ్రాయింగు రూమ్. సోఫాలో కూర్చుని ఒక అమ్మాయి ఇంగ్లీషు వార పత్రిక చదువుతోంది.

"ఏమండీ" తలెత్తి చూసింది ఆ అమ్మాయి.

"ఎవరు కావాలండీ?"

"శైలజ గారండీ."

"సరే, పిలుస్తాను కూర్చోండి." అంటూ ఆ అమ్మాయి లోపలికి వెళ్ళింది.

మూర్తి సోఫాలో కూర్చున్నాడు. అతని వేళ్ళకు వారపత్రిక కన్పించింది. అందులో తన కథ 'జీవితం వేరు, బతుకు వేరు' ప్రచురితమైంది. తను ఊరికన్నా ఈ పత్రిక ఒక రోజు ముందు వస్తుంది కాబోలు అనుకున్నాడు. డ్రాయింగు రూమ్ చక్కగా అలంకరించబడిఉంది. నేలంతా మొజాయిక్ చేయబడి, అందమైన ఎర్రటి కార్పెట్ దాని మీద వేయబడి ఉంది.

"నమస్తే, మూర్తిగారూ" అని చేతులు జోడించింది ఇందాక అమ్మాయే బయట నుండి వచ్చింది.

అయితే [illegible]. [illegible] పని మనిషి ట్రేతో [illegible], కాఫీ తెచ్చి టీపాయ్ మీద పెట్టాడు.

'సన్నగా, పొడుగ్గా, తెల్లగా, అందమైన


సాహితీ

# ప్రతిభా సంపన్నుల ఉత్తమ సాహిత్యం

కిషన్ చందర్ నవలలు:

| | |
|---|---|
| జంగ్లీ | 9—00 |
| దాదర్ వంతెన పిల్లలు | 6—00 |
| నేఫాలో గాడిద | 3—50 |
| ఐదుగురు లోఫర్లు | 5—00 |

రాహుల్ సాంకృత్యాయన్ రచనలు:

| | |
|---|---|
| జయయౌధేయ | 8—00 |
| సింహసేనాపతి | 9—00 |
| దివోదాసు | 3—50 |
| విస్మృత యాత్రికుడు | 12—00 |
| మధురస్వప్నం | 10—00 |
| ఋగ్వేదఆర్యులు | 12—00 |

ప్రేమ్ చంద్ నవలలు:

| | |
|---|---|
| గబన్ | 8—00 |
| ప్రతిజ్ఞ | 8—00 |

## నవలా తోరణం

| | |
|---|---|
| అతడు—ఆమె ( 1, 2 భాగాలు ) ఉప్పల లక్ష్మణరావు | 12—00 |
| అతడు—ఆమె ( 3 వ భాగం ) ఉప్పల లక్ష్మణరావు | 7—50 |
| చంఘిజ్ ఖాన్ ... తెన్నేటిసూరి | 14—00 |
| నీలం నోట్ బుక్ ... కజకెవిచ్ | 2—50 |
| మృత్యుంజయులు బొల్లిముంత శివరామకృష్ణ | 4—50 |
| ప్రతిద్వంది ... సునీల్ గంగూలీ | 5—00 |
| లండన్ లో ఒక రాత్రి ... సజ్జాద్ జహీర్ | 4—50 |
| సుశీల ... నిడమర్తి సత్యనారాయణ | 9—00 |

## విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

చంద్రం బిల్డింగ్స్
విజయవాడ-520004.

## విశాలాంధ్ర బుక్ హౌస్

విజయవాడ - హైదరాబాద్
విశాఖపట్నం - అనంతపురం
తిరుపతి - వరంగల్

ఉంగరాల జుత్తుతో దేవతలా ఉండే ఈ దేవతేనా శ్వేత' అనుకున్నాడు మూర్తి.

'పత్రికలో వేసే ఫోటో కంటే, సూదిముక్కుతో పొడుగ్గా, సన్నగా, అందంగా ఉన్న ఇతనేనా ప్రఖ్యాత రచయిత మూర్తి' అనుకుంది శ్వేత.


"ఏమిటి మూర్తిగారూ! కనీసం ఒక ఉత్తరమైనా రాయకుండా వచ్చేశారు. కనీసం ఉత్తరం వ్రాస్తే స్టేషనుకు వచ్చి రిసీవ్ చేసుకునే దాన్నిగా'' అంది నిష్ఠూరంగా. కోకిల-కంఠంతో, పూర్వపు పరిచయమెంతో ఉన్నదానిలా.

"లేదు శ్వేతా! 'సిరికిం జెప్పడు శంఖ చక్ర యుగమున్' అన్న పరిస్థితయింది. ఈ ఊళ్ళో ఇంటర్వ్యూ ఉంది. నిన్న వచ్చాను. అది అయిపోయింది. ఇంక ఇవాళ మధ్యాహ్నం వెళ్ళిపోదామని, ఎలాగా వచ్చాను కదా నిన్ను ఒక సారి చూసి పోదామని.''






అమృతాంజన్
శక్తివంతమయిన
బాధానివారిణి




అనోలియమ్
జలుబుకి
సున్నితమయిన
మందు




అమృతాంజన్
శక్తివంతమయినది. తల నొప్పులు, వెన్ను నొప్పులు, కండరాల నొప్పులు, బెణుకులు మరియు జలుబుల నుంచి శీఘ్రంగా ఉపశమనం కలిగించడానికి దానిలో పది శ్రేష్ఠమైన ఔషధాలు వున్నాయి.

అనోలియమ్ జలుబులని, దగ్గులని పారద్రోలుతుంది. మృదువయిన చర్మాలకోసము అది ప్రత్యేకంగా తయారుచేయబడింది. మీ ఇంట్లో వాటిని ఎప్పుడూ అందుబాటులో వుంచుకోండి.

అమృతాంజన్ మరియు అనోలియమ్ — ఇంటింటా అవసరమయిన నమ్మకమయిన దివ్య ఔషధములు.

అమృతాంజన్ లిమిటెడ్.
80 సంవత్సరాలకు పైగా నమ్మకమయిన గృహ ఔషధములను తయారుచేస్తున్నవారు.

"అయితే నిన్న వచ్చి, ఇవాళా రావడం? ఎక్కడ దిగారూ. ముట్టాశెలరాబా ఉన్నారా?" అడిగింది ప్రశ్నార్థకంగా, కాఫీ వంపుతూ. వంగి కాఫీ వంపి నప్పుడు, పొడుగాటి ఆమె జడ నేల జీరాడింది. తలలో ఎర్ర గులాబీ చిరునవ్వు నవ్వింది.

"ముట్టాలెవ్వరూ లేరు, శైలజా! హోటల్లో దిగాను అది సరేగానీ, మీ అమ్మగారు లేరి?" అడిగాడు మూర్తి చిన్నట్టు చేతిలోకి తీసుకుంటూ.

"భలేవారే! మీకు హోటల్లో దిగాల్సిన ఖర్మ ఏమిటండీ—సరాసరి మా ఇంటికి వచ్చారు, మేం ఆ మాత్రం ఆతిథ్యం ఇవ్వలేమా" నిష్ఠూరంగా అంది శైలజ.

"అదేం లేదు శైలజా..." తప్పించుకో చూశాడు.

"వచ్చేందే జరిగిపోయిందానికి ఎవరేం చేయగలరు? మా అమ్మ కేంపులో ఉండిపోయింది గానీ, లేకపోతే మీరు చేసిన పనికి వే వెన్ని చీవాట్లు తినేవారో!" అంది నవ్వి.

మూర్తికి ఏం మాట్లాడాలో తోచలేదు. కాస్సేపు కథల గురించి మాట్లాడుకున్నారు. హాల్లో గోడ గడియారం పది గంటలు కొట్టింది.

"ఇంక వస్తాను, శైలజా!" అన్నాడు మూర్తి.

శైలజ నిశ్చేష్టురాలైంది.

"అదేమిటి, సార్! మా ఇంట్లో ఆతిథ్యం స్వీకరించకుండానే..." అంది తనూ లేస్తూ.

"ఇంకోసారి" అన్నాడు మూర్తి.

"అలా కాదు. ఇవాళ మీ అభిమాన పాఠకురాలి కోరిక అంగీకరించి తీరాలి. లేక మీ కేమయినా కుల మత పట్టింపులు ఉన్నాయా? మా ఇంట్లో అప్పు డప్పుడు నాన్-వెజిటేరియన్ తీసుకుంటాం" అంది.

మూర్తి ఇరకాటంలో పడ్డాడు.

"మీ రలాగే లైబ్రరీ గదిలో కూర్చోండి. నే నిప్పుడే వస్తా" అని శైలజ మూర్తిని తన గదిలోకి తీసుకెళ్ళింది

లైబ్రరీ గదిలో పుస్తకాలు చూసి ఆశ్చర్య పోయాడు. ఆమె ఏదో సామాన్య పాఠకురా లను కున్నాడు. కానీ, ఇంత సాహిత్యాభిలాషి అనుకోలేదు. ఆమె ముందు తనవ్యక్తిత్వాన్ని బేరీజు వేసుకున్నాడు. రేక్‌లో పుస్తకాలు తీసి ఒక్కొక్కటి చదివాడు. నున్నగా, నిగనిగ లాడుతున్న గ్లాస్ కిటికీ మీద ఉన్న రేక్‌లో తన కథలు, ఉత్తరాలు క్రమబద్ధంగా ఉన్నాయి. టేబిల్ మీద వారపత్రికలు ఇంగ్లీషు మేగజైన్సు ఉన్నాయి.

ఎన్ని నిమిషాలు గడిచాయో అతనికే తెలియదు.

"సారీ, మిమ్మల్ని ఒంటరిగా కూర్చో బెట్టేశాను" అంది శైలజ వస్తూ.

"అం ఫరవాలేదులే" అంటూ శైలజను చూశాడు మూర్తి.

"మీరు కథలు ఎలా రాస్తారండీ!"

తవ్వేశాడు మూర్తి.

"అది కాదండీ. ప్లాటు ముందు ఎన్నుకుంటారా? లేక ఏదైనా సన్నివేశం చూసి ప్రభావితులై రాస్తారా" అని అడిగింది.


"లేదు, శైలజా. ఎప్పటికి ఎలాగ తోస్తుంటే అలాగ రాస్తాను" అన్నాడు మూర్తి ఎటూ తేల్చి

తామర, గజ్జి, చిడుము, దురద మొదలు చర్మవ్యాధులు

ఒరిపిడి, మొటిమలకు...

వాడండి.

నిక్సోడెర్మ్




మీ చర్మము లోపలి కంటా పోయి తాకినంతనే క్రిములను సంహరించే శాస్త్రీయమైన ఆయింట్‌మెంట్ — మీ చర్మ సహజ ఆరోగ్యమును తిరిగి సంపాదించు కొనుటకు అతి త్వరలో సహాయ పడుతుంది.

2 సైజులలో లభిస్తుంది.

ఇంకొక రోజు కూడా బాధ పడకండి. ఈ రోజే నిక్సోడెర్మ్ తెప్పించుకోండి.

JAIJONS-316 TEL

శుభవార్త



నాడీప్రవీణ, దీర్ఘరోగ నిపుణులు

డా॥ ఎన్. ఎస్. రావు, M.B.H., R.M.P.

గారిని సంప్రదించండి :

రావూస్ ప్రోడక్ట్సు & క్లినిక్,

చింతలబస్తి, 6-2-961, ఖైరతాబాదు,

హైదరాబాదు - 500004 (ప్రీమియర్ కేఫ్ సందులో)

శరీర బలహీనత, గాలిగా పెరుగుట గాని, చిన్నప్పటి నుండి ఎన్నగానుండి ఏ మందువలన లావు కాకపోవుట, అంగములు పుండలసిన సైజులో పుండక పోవుట, నరముల బలహీనత, మానసిక వ్యాధులు, పిట్సు, ఉబ్బసం, గుండె దడ, రక్త ప్రసరణ ఎక్కువ గానుండుట, రక్త తక్కువ గానుండుట, సర్వవిధములైన దగ్గులు, ఉబ్బసం, పొత్తికడుపు ఎత్తుగా పెరగడం, జలోదరం, కడుపు నొప్పి, గ్యాస్ట్రిక్ (అల్సర్స్), లివర్ జబ్బులు, కడుపులో గాలి చేరుట, స్త్రీల పుట్టుకోట నొప్పి, కుసుమ వ్యాధి (ఏ రంగైనా సరే), మూత్ర వ్యాధులు, మూత్రాశయం, పరిబీజం, సుఖవ్యాధులు, స్త్రీలకుగాని, పురుషులకుగాని ఒకరిపై ఒకరికి విముఖత, పిల్లలు లేకపోవుట, వీపు నొప్పి, నడుమునొప్పి, కీళ్ళ వ్యాధులు, వాపు, నీరు చేరుట, చర్మ వ్యాధులు, పుండ్లు, ఎక్కడైనా వచ్చేటు దళసరి ఎక్కుట, బోదకాలు, జ్వరం, పక్షవాతం మొదలైన వ్యాధులు దీర్ఘ వ్యాధులుగా పరిణమించినప్పుడు మాత్రమే వీరు చికిత్స చేయుదురు. తరుణ వ్యాధులు వీరు చూడరు. క్యాంపు ప్రతినెల ఉన్నట్లుండి :— 4 వ తేది: కర్నూలు: రవిప్రకాశ్ లాడ్జి — 5 వ తేది: అనంతపూర్: హోటల్ పుష్పగిరి — 6 వ తేది: గుంతకల్: శ్రీలాడ్జి — 7 వ తేది: కడప: ప్రతాప్‌లాడ్జి స్టేషన్‌రోడ్—8 వ తేది: తిరుపతి: భీమాస్ అనెక్స్ లాడ్జి—9 వ తేది: మదనపల్లి: శ్రీ లాడ్జి—10 వ తేది: చిత్తూరు: M.S.R. లాడ్జి — 11, 12 తేదీలు: మద్రాసు: కోమల విలాస్, నెం. 5, ఫ్రాన్సిస్ జోసెఫ్ స్ట్రీట్ (జి. టి.)—13 వ తేది: నెల్లూరు: రాఘవ విహార్—14 వ తేది: ఒంగోలు: అభిలాష్ లాడ్జి—15 వ తేది: గుంటూరు: ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్—16, 17 తేదీలు: వైజాగ్: బృందావన్ లాడ్జి, దాబాగార్డెన్స్—18, 19 తేదీలు: రాజమండ్రి: శాంతి నివాస్ లాడ్జి—20 వ తేది: కాకినాడ: శాంతినివాస్, లాడ్జి, గవర్నమెంటు హాస్పిటల్ ఎదుట—21 వ తేది: ఏలూరు ... మధులత — 22, 23 తేదీలు: విజయవాడ: మోడరన్ కేఫ్ గాంధీనగర్ — 2... ఖమ్మం: సాగర్ కేఫ్ (శేషమహల్ లాడ్జి) — 25 వ తేది: వరంగల్: వటరా — 26 వ తేది నుండి హైదరాబాదు.

చ్చాలేక ఆ తరవాత సరదా వివాహ ప్రసంగం మళ్ళింది.

భోజనాలైన తరవాత ఇద్దరూ కలిసి దగ్గర్లో ఏదో తెలుగు సినిమా మ్యాటినీ ఉంటే వెళ్ళారు. సినిమా విడిచి పెట్టిన తరవాత పార్కులోకి వెళ్ళి ఒక మూల కూర్చున్నారు. మాట్లాడుకుందికి ఇద్దరికీ మాటలు లేవు. లాన్‌లో పిచ్చి గీతలు గీస్తూ కూర్చున్నారు. పచ్చని గడ్డిలో ఆకుపచ్చ పురుగు రంగు చీర కట్టుకుని శైలజ సౌందర్య దేవతలా మెరిసిపోతూంది.

"నేను చాలా అదృష్టవంతుణ్ణి శైలజా. నీ వంటి సహృదయురాలివని, సంస్కారవంతు రాలవని నే ననుకోలేదు" అన్నాడు. మూర్తి సంభాషణ ప్రారంభిస్తూ.

శైలజ నవ్వింది.

"థాంక్సండి. మీరు నా అభిమాన రచయితలు. ఈ ప్రశంస దానికే నన్ను పొగడాలా" అంది. పాదు గాల ఆమె గోళ్ళు అందమైన గడ్డిమీద చిత్రంగా పందరాలు తిరుగుతున్నాయి.

"అయ్యో నేను మొట్టమొదటి నుండీ చాలా సుఖంగానే బతుకుతున్నామండీ. మా అమ్మ ఇంటర్ కాస్ట్ మేరేజి చేసుకుంది. నేనుపుట్టిన ఆరేడు సంవత్సరాల తరవాత కార్ ఏక్సిడెంట్‌లో మా నాన్న గారు చనిపోయారు. మాకు ఏదో కొంత ఆస్తి ఉన్నా, మా అమ్మ ఉమెన్ వెల్‌ఫేర్ ఆఫీసరుగా పనిచేసి ఇంత అభివృద్ధి చేసి, మా కున్న దాంట్లో ఇతరులకు సహాయం చేస్తూ బ్రతుకుతున్నాం" అంది శైలజ.

"బి. ఏ. అయిపోయింది గదా. తరవాతేం చదవ లేదు?" అడిగాడు మూర్తి.

"లేదండి. నాకు మరి చదవడం ఇష్టం లేదు. సాహిత్యం అంటే నాకు విపరీతమైన అభిమానం. నేను జీవితంలో సెటిలయి పోదామనుకుంటున్నాను" అంది శైలజ.

"అంటే, పెళ్ళి చేసుకుంటా నన్నమాట. నిజమే. జీవితాన్ని నిర్దిష్టంగా నడిపించుకోవడానికి కూడా స్త్రీ పురుషులకు పెండ్లి ముఖ్యం కదా మరి."

"వివాహం విషయంలో మా అమ్మ నాకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది" అంది శైలజ సిగ్గు పడుతూ.

"అంటే నువ్వెవరినైనా ప్రేమించావా?" అన్నాడు మూర్తి అనవసర ముఖమైన ఆమెను చూస్తూ. అలుముకుంటున్న చీకటిని కరిగించడానికి పార్కులో లైట్లు వెలిగాయి. శైలజ నుండి సమాధానం రాకపోయేటప్పటికి మూర్తి మళ్ళీ అడిగాడు.

"అవును, మూర్తిగారూ. వివాహం విషయంలో నే నొక నిర్ణయానికి వచ్చాను. నాకు మొదటి నుండీ సాహిత్యమంటే విపరీతమైన అభిమానం. నే నొక ప్రసిద్ధ రచయితని ఆరాధిస్తున్నాను. ఆయన ఒక రచయిత. ప్రేమించినప్పుడు ఆయన అందం నాకు తెలియదు. అయితే అందగాడని ఇప్పుడే తెలిసింది" అంది శైలజ పిచ్చిగా పచ్చని గడ్డితో ఆటలాడుతూ.

మూర్తి అర్థం చేసుకుంటున్నాడు.

"అందగాడైన ఆ వ్యక్తి రచయిత కాదని తెలిస్తే ప్రేమించగలవా నువ్వు."

"అదెలా కుదురుతుంది. అతనిలోని రచయితనుకి వ్యక్తిత్వాన్ని, ఆత్మ సౌందర్యాన్ని ఆరాధిస్తున్నాను. తరవాతే అందగాడని తెలిసింది. అతను రచయిత కానప్పుడు నా ఆరాధన నశించి, నా బంగారు ఊహలు తారుమారై నే నొక పిచ్చిదాన్నిగా తయారయి పోతాను" అంది ఆవేశంగా.

మూర్తి చలించాడు.

"ఇంతకీ ఎవరు చెబుదూ?"

శైలజ సిగ్గుపడిపోయింది. చూపుడు వేలు అతని వేపే చూపించింది. మూర్తి మళ్ళా చలించి పోయాడు ఆమె నిర్ణయానికి.

"ఇది సాధ్యమా" అన్నాడు. అతని గొంతు వణికింది.

నిజం చెబుదామనుకున్నాడు ముందే. స్వార్థం ఆ పని చేయనివ్వలేదు. శైలజ తన కొక నయమైనచోటుకింద జవు కడుతుందని భయమేసింది.

"ఏం—ఎందుకు సాధ్యం కాదు? మీ రెవరినైనా ప్రేమించారా?"

"ప్రేమించాను."

"ఎవర్ని?" శైలజ గుండె గుబగుబలాడింది.

"ఇలారా" అన్నాడు శైలజ దగ్గరగా జరిగింది.

"నాడు" అన్నాడు, తన కళ్ళను చూపిస్తూ.

శైలజ సిగ్గుపడి పోయింది, మూర్తి గాఢ పరిష్వంగంలో.

*   *   *

"మీరీ మధ్య ఒక్క కథకూడా రాసినట్లు లేదు" అంది శైలజ, సన్నాలుమీద పాల గ్లాసు పెడుతూ.

పెళ్ళయి నెల రోజులైంది.

మూర్తి అత్తవారింటికి మకాం మార్చేశాడు. కొత్తదంపతులకు రోజులు క్షణాల్లా దొర్లిపోయాయి. ఆ ఊళ్ళోనే ఉద్యోగం దొరికింది.

మూర్తి మళ్ళా ఇరకాటంలో పడ్డాడు.

"ఏమిటూనగానం? మీరు ప్రపంచ ప్రఖ్యాత రచయిత అయిపోవాలి. నా భర్త గొప్ప రచయితన్న ఖ్యాతి నాకు దక్కాలి. ఇది నా స్వార్థం" అంది పాడ్‌తో పేపర్లు, ఫైల్ తెచ్చి పెడుతూ.

"మూడ్ రావటం లేదు శైలూ, అదీగాక 'వివాహం విద్యానాశాయా. సర్వనాశాయ, రోభవా...'" అన్నాడు సంజాయిషీ ఇస్తూ.

"అదేం కుదరదు. ఇవాళ మీరు రాయాల్సిందే. నేను కావాలంటే ఏదో గదిలో పడుకుంటాను" అంది చూపుడు వేలితో బెదిరిస్తూ.

మూర్తి మళ్ళా నిజం చెప్పేద్దా మనుకున్నాడు. కానీ, చెప్పలేక పోయాడు. భార్య సెంటిమెంటు దెబ్బ తింటే ఏ ముప్పుతుందోనని అతని భయం.

"అలాగే రాస్తా, శైలూ. నాలో రచయిత నిద్రపోయాడు. కొంచెం టైమ్ కావాలి" అన్నాడు ఆమెను దగ్గరకు తీసుకుంటూ. శైలజ మరేం మాట్లాడలేదు.

అర్ధరాత్రయింది. మూర్తికి మెలకువ వచ్చింది. ఎదురుగా టేబిల్ మీద పేడ్‌లో కాగితాలు ఫేన్ గాలికి రెపరెప లాడుతున్నాయి. గ్లాసులో మంచి నీళ్ళు తాగి, టేబిల్ దగ్గర కూర్చున్నాడు. ఏదైనా కథ రాద్దామని ప్రయత్నించాడు. అరగంట గడిచినా, తెల్ల కాగితం మీద అక్షరం పెట్ట లేక పోయాడు. శైలజ మంచం వేపు చూశాడు. గ్రీక్ దేవకన్యల్లా ఆమె అందంగా, అమాయకంగా నిద్ర పోతూంది.

"నేను కథలు రాయలేను, శైలూ. ఇంతవరకూ నేను రాసిన కథలన్నీ నావి కావు. మా నాన్న రాసి పత్రికకు పంపకుండా పాతట్రంకుపెట్టెలో ఉంచేస్తే, ఒకనాడు చిత్తు కాగితాలు అమ్ముదామని తీస్తే, కథలు దొరికాయి. అవి తిరిగి ఫెయిర్ చేసి, నా పేరుతో పంపించి రచయిత 'పేరు సంపాదించాను.'

"ఈ అసలు కథ నీకు చెప్పలేను శైలూ. ఇది, తెలిస్తే మన జీవనబంధం తెగిపోతుందేమో?" అనుకున్నాడు బాధగా. కుర్చీమీద నుండి లేచి శైలజ నుదుటి మీద గాలికి అస్తవ్యస్తంగా కదలాడుతున్న ముంగురులు సవరిస్తూ.

*

ఉచితము : ఉచితము
తెల్లమచ్చలు
అన్నిరకాల మచ్చలను, ఎరుపురంగును మా ప్రఖ్యాత మందు అనాదు గోళులలో మాన్పును. త్వరలోనే చర్మము సహజపు రంగు పొందును. ప్రచారమునకై ఒక రూపి మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయుండి. వివరాలకు
BHARAT AYURVEDASHRAM
P. O. Katri Sarai (Gaya)

ఇంటిల్లిపాదికి ఆనందాన్ని,
ఆహ్లాదాన్ని కలిగించేవి
కాపిలిపాటి విజయలక్ష్మి
నవలలు

| | |
|---|---|
| చక్రపాణి | 9-00 |
| తృప్తి | 7-00 |
| గెలుపు | 6-00 |

ముందుగానే M.O. పంపితే పోస్టేజి ఉచితం. మీకు ఒకటిగాని, రెండుగాని కావాలంటే బాకీ ధర M.O. పంపండి. పోస్టేజీతో V.P.P. పంపుతాము.
క్వాలిటీ పబ్లిషర్స్,
విజయవాడ – 2.